## ఆయుర్వేదము రసవిద్య

రసశాస్త్రము ఆధారముగా పాదరసమునే పరమాత్మ యొక్క సాకారరూపముగా భావించవలెను. భగవంతుడు అధిక శక్తిసంపన్నుడు. పాదరసాన్ని మించిన శక్తివంతమైన ధాతువులేదు. గాయత్రీ మంత్రమునందలి 'భర్గ' శబ్దము పాదరసమునకు రసాయనిక అర్ధముగా చెప్పవచ్చును.

ఈ విద్యను తెలసిన ఒక వైద్యుడు ప్రపంచమంతా తిరుగుచూ రోగులకు చికిత్స చేసేవాడు. అతడు సుమారుగా 350 సంవత్సరాలు పైబడి జీవించి ఉండవలెను. అతడు తన చేతులతో త్రాకినంతనే మందులు అధ్భుతముగా పనిచేసెడివి. ఈ విద్య తెలుసుకుని ఆయనను అనేకమంది ఈ రసవిద్యను ప్రయోగించి చూపమని వేధించగా ఔషధుల రసములో ఆయన ఒక లోహపు ముక్కను వేసి ఒక బట్టిలో ఉంచిరి. 15 రోజుల తరువాత అది స్వఛ్ఛమైన బంగారముగా మారెను. కంసాలి దానిని పరీక్షించి అది స్వఛ్ఛమైన బంగారముగా నిర్ధారణ చేసెను. ఈ విదానము నేర్పమని అతనిని వేధింపగా అతడు ఒక పద్యమును చెప్పెను. దాని అర్ధమును గ్రహించి ఆ విద్యను తెలిసికొనమని చెప్పెను. బహుశా ఏ పాఠకులైనా చదివి అర్ధము తెలిసికొనగలరేమో!!

**తోరస్ మోరస్ గన్ధక్ పారా**

**ఇన్హీ మార్ ఇక్ నాగ్ సవారా**

**నాగ్ మార్ నాగిన్ కా దేయ్**

**సారాజగ్ కంచన్ కర్ లేయ్**

ఆ వైద్యుడు రెండు సంవత్సరముల తరువాత అదృశ్యడయ్యెను. అతని జాడ ఎవరికీ తెలియలేదు. సామాన్య మానవులు ఈ విషయాన్ని తప్పనిసరిగా తెలిసికొని తీరాలి. ఆధ్యాత్మికతకు చమత్కారములకు ఏ విధమైన సంబంధము లేదు. ఈ మార్గమున నడిచిన వారికి కొన్ని అతీంద్రియశక్తులు వికసించును. వానిని మహత్వపూర్ణమైన ప్రకృతి యొక్క విధానముననుసరించి ఉఛ్ఛస్తరీయ ఆత్మలే ఉపయోగము చేసికొనగలవు. వీరు వీటిని ఎక్కడపడితే అక్కడ వెదజల్లుతూ తిరుగరు. ఎవరైతే వాటిని ప్రదర్శించుటకు ఉత్సాహము చూపిస్తారో వారు నిజముగా సిద్ధపురుషులు కారు. గారడీవారు మాత్రమే.

పై మంత్రమును ధన త్రయోదశీ,చతుర్దశి, మరియు దీపావళి పర్వదినమున ప్రత్యేకముగా పఠించవలెను